# వాగ్వాదిని ఉపాసన

సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్

Regd. 192/2019



# వాగ్వాదిని ఉపాసన

వాక్కులను పలుకునది. వాగ్వాదిని అను ఒక దేవతామూర్తి. ఈ దేవిని గురించి త్రిపురాసిద్ధాంతంలో

సర్వేషాం చ స్వభక్తానాం వాదరూపేణ సర్వదా
స్థిరత్వా ద్వాచి విఖ్యాతా లోకే వాగ్వాది నీతి సా ||

సమస్తమైన తన భక్తుల నాలుకలయందు వాగ్రూపంలో ఉండే దేవత కాబట్టి వాగ్వాదిని అనబడుచున్నది. లఘుస్తవంలో కాళిదాసు

శబ్దానాం జననీ త్వ మత్ర భువనే వాగ్వాదినీ త్యుచ్యతే

లోకంలో శబ్దాలను పుట్టించే దేవత కాబట్టి ఈమె వాగ్వాదిని అనబడుతున్నది. వాక్కు నాలుగురూపాలుగా ఉంటుంది.

1. పర

2. పశ్యంతి

3. మధ్యమ

4. వైఖరి

ఇందులో వాక్కు పరారూపంలో ప్రారంభమయి వైఖరిరూపంలో బయటకు వస్తుంది. ఈ పరావాక్కుకు అధిదేవత పరమేశ్వరి. అందుకే ఆవిడవాగ్వాదిని అనబడుతుంది.

ఈ దేవత అనుగ్రహం తో వాక్కు స్పష్టంగా వస్తుంది, వాక్కుకు సంబంధించిన దోషాలు తొలగిపోతుంది, చక్కటి వాక్చాతుర్యం తెలివి జ్ఞాపకశక్తి పెరుగుతుంది. న్యాసపూర్వకంగా దేవిని పూజించి సంకల్పమ్ చెప్పుకొని మంత్రం తో అమ్మవారి అర్చన, జపం ,ధ్యానం చేస్తే అనేక ఆరోగ్య సమస్యలు తొలగిపోతుంది. పిల్లలకు చదువు బాగా వస్తుంది.

అస్యశ్రీవాగ్వాదినీ మహామంత్రస్య దక్షిణామూర్తి ఋషిః | పంక్తిచ్ఛందః | శ్రీమద్వాగ్వాదిన్యంబాదేవతా! ఐం బీజం! సౌఃశక్తిః క్లీం కీలకం! జపే వినియోగః

**న్యాసము :-** ఐం | క్లీం | సౌః | సౌః | క్లీం | ఐం

**ధ్యానము :-**

పుస్తకజపవటీహస్తే ! వరదాభయచిహ్నచారుబాహులతే|

కర్పూరామలదేహే ! వాగీశ్వరి ! శోధ యాశు మమ చేతః

**మంత్రము :** ఐం క్లీం సౌః వదవదవాగ్వాదిని స్వాహా



యా కుందేందు తుషార హార ధవళా

యా శుభ్ర వస్త్రాన్వితా

యా వీణా వరదండమండితకరా

యా శ్వేత పద్మాసనా

యా బ్రహ్మచ్యుత శంకర ప్రభుతిభిఃద్దేవైస్సదా పూజితా సామాంపాతు

సరస్వతి భగవతీ నిశ్శేశజాడ్యాపహ